ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు

మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న కార్పొరేటర్లు సిద్దాల బీరప్ప, సిద్దాల భరత్ తదితరులు. - బడంగ్‌పేట, డిసెంబర్ 17

మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన సబితాఇంద్రారెడ్డిని ఆదివారం మార్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్కేపురం కార్పొరేటర్ రాధాభీరజ్‌రెడ్డి, నాయకులు శ్రీశైలం యాదవ్, సుదర్శన్, రమేశ్‌గౌడ్. - ఆర్కేపురం, డిసెంబర్ 17

ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు

ఆర్కేపురం, డిసెంబర్ 17 : ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సామాజిక సేవా వేత్త చిలుక ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్‌నగర్ ఫిఫ్టీ(50)యాడ్స్‌లో మూడు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్ సమస్యను ఉపేందర్‌రెడ్డి తన సొంత నిధులతో పరిష్కరించారు. కొత్త త్రీ ఫేజ్ బోరు మోటర్, వైరింగ్, కుళాయిలు ఏర్పాటు చేసి వాటర్ ట్యాంక్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. అనంతరం బస్తీవాసులు ఉపేందర్‌రెడ్డిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక, మమత, సంతోష, జయశ్రీ, రమాదేవి, లక్ష్మి, లావణ్య, కవిత, మాధవి, స్వరూప, రాజునాయక్, విజయ్, భాస్కర్‌నాయక్, శ్రావణ్, హరినాయక్, ప్రేమ్ తదితరులు ఉన్నారు.

సమాజానికి ఆరోగ్యవంతమైన యువత అవసరం

విద్యార్థులు తయారు చేసిన వివిధ వంటకాలను పరిశీలిస్తున్న గోవర్ధన్‌రెడ్డి

ఆర్కేపురం, డిసెంబర్ 17: విద్యార్థులకు చిన్నతనం నుంచే పౌష్టికాహారాన్ని అందించాలని శ్రీ త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. సరూర్‌నగర్ డివిజన్‌లోని శ్రీత్రివేణి పాఠశాలలో మాస్టర్ చెఫ్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తల్లిదండ్రుల సహాయంతో పౌష్టిక విలువలు కలిగిన ఆహార పదార్థాన్ని తయారు చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. భావితరాలకు మనం అందించే ఆస్తులు ఆరోగ్యమేనని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే పెద్దల వాక్యాన్ని ఆచరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సునీల్, హెడ్ మిస్ట్రెస్ యోగేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీస్కూల్ చౌరస్తాలో ట్రాఫికర్

- ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు
- సమస్యను పరిష్కరించాలని ప్రజల వేడుకోలు

హయత్‌నగర్ ఓల్డ్ రోడ్డులో జీస్కూల్ చౌరస్తా వద్ద నెలకొన్న ట్రాఫిక్ జామ్

హయత్‌నగర్, డిసెంబర్ 17: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ విలేజీ, జీ స్కూల్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు చేపడుతుండటంతో పలు వాహనదారులు ఓల్డ్ విలేజ్ రోడ్డులో రాకపోకలు సాగిస్తున్నారు. జీస్కూల్ చౌరస్తా వద్ద కొంత కాలంగా ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు అవస్థలకు గురవుతున్నారు. ట్రాఫిక్ ఇబ్బందుల కారణంగా సకాలంలో ఆఫీసులకు, గమ్య స్థానాలకు చేరుకోలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పక్కనే జీస్కూల్‌కు చెందిన బస్సులు వచ్చి వెళ్తుండటతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. చౌరస్తా వద్ద వాటర్ వర్క్స్ మంచినీటి పైపులు పలుమార్లు లీకేజీలు వస్తుండటంతో కూడా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని చెబుతున్నారు. మున్సిపల్, వాటర్ వర్క్స్ అధికారులు జీస్కూల్ చౌరస్తా వద్ద పకడ్బందీగా పైపులైన్ పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులకు కలుగకుండా చూడాలని కోరుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు జీస్కూల్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయం

మల్‌రెడ్డి రంగారెడ్డి నగర్‌లో బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట, డిసెంబర్ 17: ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. చంపాపేట డివిజన్ పరిధిలో కొనసాగుతున్న బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధి పనుల్లో కొంత ఆటంకం కలిగిందని.. పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. తవ్వకాలు చేపట్టిన చోట త్వరితగతిన పనులు పూర్తిచేసి గుంతలమయంగా ఉన్నచోట మట్టిపూడ్చి కాలనీ వీధులను వెంటనే చదును చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్‌వింగ్ అధ్యక్షుడు రవిముదిరాజ్, ధర్మకర్తలు చీర తిరుమలేశ్, నాయకులు నిషికాంత్‌రెడ్డి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

23న సింగరేణి డే వేడుకలు

మన్సూరాబాద్, డిసెంబర్ 17: నాగోల్ డివిజన్ పరిధి లలితానగర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. డిసెంబర్ 23న నిర్వహించనున్న సింగరేణి డే వేడుకలు, నూతన కమిటీ నియామకం, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ, సీనియర్ సిటిజన్లకు భీష్మ అవార్డుతో సత్కారం తదితర కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆళవందార్ వేణుమాధవ్, సంయుక్త కార్యదర్శి ఎస్.నర్సింగ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 23న లలితానగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గీస కనకయ్య, టి.నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

పెన్షనర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మయ్య, శివారెడ్డి, సుభాకర్‌రావు

పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

ఆర్కేపురం, డిసెంబర్ 17 : కొత్తపేటలోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ కె.లక్ష్మయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన డిసెంబర్ 17న ప్రతి సంవత్సరం పెన్షనర్స్ డే వేడుకలను నిర్వహిస్తున్నామని చెప్పారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం 1941-42 సంవత్సరంలో జన్మించిన సూపర్ సీనియర్ సిటిజన్స్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.సుభాకర్‌రావు, కోశాధికారి యాదగిరిగౌడ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా అయప్ప మహాపడి పూజ

మహేశ్వరం, డిసెంబర్ 17: మహేశ్వరం మండల కేంద్రంలో పోచమ్మ గుడి వద్ద ఆదివారం నిర్వహించిన అయప్ప మహాపడి పూజను ఘనంగా నిర్వహించారు. ఒగ్గు శ్రీశైలం గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపడి పూజ కార్యక్రమానికి మండలం నుంచి అయప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కేసీతాండ సర్పంచ్ మోతిలాల్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ పొల్కం బాలయ్య, నాయకులు కూన యాదయ్య, అంబయ్య యాదవ్, పర్వతాలు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరంలోని పోచమ్మగుడి వద్ద ఒగ్గు శ్రీశైలం గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన అయప్ప మహాపడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న అయప్ప స్వాములు